





GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 77 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 27 మే 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్








## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

### కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య

**న్యూఢిల్లీ,మే26(సమయజ్యోతి):**

దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి




## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని | మనకు హాని కలిగించే చర్యలతోనో సరి

● భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే ● గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్,మే26(సమయజ్యోతి):**

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు.




## ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం

### ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

### గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు.

## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

● కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు
● మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
● డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు..

02



## ముమ్మాటికీ రాహుల్ విజయం

### ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




**న్యూఢిల్లీ,మే26(సమయజ్యోతి):**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది..

## అందాల పోటీలకు 200 కోట్లు

### రైతన్నలకు మాత్రం మొండిచేయి

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,మే26(సమయజ్యోతి):**

అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు.

02




## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

### ఐదురోజుల పర్యటనలో భాగంగా

### హైదరాబాద్‌కు రాక

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు- నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు- , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్టర్న్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.



# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

**అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు**

**సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ**

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

**వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.


# త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు

**మంత్రివర్గ విస్తరణకుకూడా రాహుల్ ఓకే**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,మే26(సమయజ్యోతి):**


ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.



మొదటి పేజీ తరువాయి

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు- ఇటీ-వల ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.



మొదటి పేజీ తరువాయి

# పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి

కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

# 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవిని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం

ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విధంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# ముమ్మాటికీ రాహుల్ విజయం

రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు

మొదటి పేజీ తరువాయి

# అందాల పోటీలకు 200 కోట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు-పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా ఉండాలి

## ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా కార్యకర్తలు ఉండాలని, ప్రజల సమస్యలను తీర్చలేకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి సమక్షంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీని నమ్మి, వేల మంది ఓట్లు వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ప్రజలు ఎంతో ఆశిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తల మీదనే ఉన్నదని తెలిపారు. కార్యకర్తలందరూ ఏకాభిప్రాయంతో గ్రామ, మండల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుల ప్రభుత్వమని సకలజనుల మేలుకొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వమందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూసి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సొంతింటి కలా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ఇప్పటికే ఎంతోమంది పేర్లు రేషన్ కార్డులలో చేర్చబడ్డాయని తెలిపారు. భారీ వర్షాలకు కొనుగోలు జరుగుతున్న సమయంలోనే వరి ధాన్యం తడిసిపోయిందని తడిసిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు తర్వాత వారం రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని, త్వరలోనే బోనస్ కూడా రైతులకు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్,బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య గ్రామ శాఖ అధ్యక్షులు, బీసి ఎస్సి ,ఎస్టి ,మైనారిటీ అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ.

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - 40 ఫిర్యాదుల స్వీకరణ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



పోలీస్ స్టేషన్ కు వచ్చే మరియు పోలీస్ స్టేషన్ కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు.సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా నలుమూలల నుండి దాదాపు 40 మంది ఫిర్యాదుదారులు వివిధ కారణాలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందించడం జరిగింది.అందించిన ఫిర్యాదులలో ముఖ్యంగా పట్టణంలో వివిధ రకాల మోసాలు జరిగిన వాటిపై ఫిర్యాదులను అందించారు.మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు.బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలు శిఖర స్థాయికి చేరుతాయని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత పెంపొందించబడుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు,ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ పదిమంది నిందితులను సోమవారము ఆర్మూర్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి గట్టు గంగాధర్ వారికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లుగా సోమవారం స్టేషన్ హౌస్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# శిథిలావస్తా ఇంటిని తొలగించ గలరు

**సమయజ్యోతి న్యూస్ మే 26 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామం లో రెండవ వాడలో మోచేతుల లింగయ్య కు చెందిన పాత ఇల్లు క్రిమి కీటకాలు నిలయంగా మారింది వచ్చే వాన కాలంలో పాములు విష పురుగులకు అవాసంగా ఉంది అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు మండల స్థాయి అధికారులు స్పందించి ఇంటిని తీసివేసి చుటు ప్రకల వారికీ ఇబ్బందులు లేకుండా చూడగలరు అని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు



# నకిలీ విత్తనాలు అమ్మితే జైలు ఊచలు లెక్క పెడతారు

## : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా.**

జిల్లాలో రైతుకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ స్పోర్ట్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులు విత్తనాలు నాటే ఎందుకు సమాయతం అవుతుంటారని పొరపాటున నకిలీ విత్తనాల కొనుగోలు చేసే రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు ప్యాకింగ్ చేయని లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదు అని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలో అన్ని విత్తనాలు అమ్మే షాపులు డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విత్తనాలు అమ్మిన. నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ యాక్ట్1966 సీడ్ కంట్రోల్ ఆర్డర్1983 ఈ.పీ యాక్ట్ 1986 కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్. డిఎస్పీ వెంకటేశ్వరరావు. ఎడిఏ చంద్రశేఖర్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. మున్నా. సిఐలు స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు. మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మే 26.**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. రైతు రుణమాఫీ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు.

అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులపై వైద్య శాఖ ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ వివాదం..

## కాంగ్రెస్ వర్సెస్ టిఆర్ఎస్ తోపులాటలు..

## పోలీసుల లాఠీ-చార్జీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రోటోకాల్ వివాదాలు నాడు నేడు షరా మామూలే ఐనా, కార్యకర్తల అత్యుత్సాహం.. ఇరు వర్గాల తోపులాటలు.. పోలీసుల లాఠీచార్జి వరకు వెళ్ళింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం టిఆర్ఎస్, కాంగ్రెస్ ఇరువర్గాల వద్ద తోపులాట ఉద్రిక్తత చోటు చేసుకోగా పోలీసులు లాఠీ చార్జికి దిగారు. లాఠీలు జూలిపించి చెల్లాచెదరు చేసే ప్రయత్నం చేశారు. కొందరికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఇరు వర్గాల నాయకులను, కార్యకర్తలను వాహనాల్లో పోలీసులు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ సందర్భంగా ప్రోటోకాల్ పాటించడం లేదని టిఆర్ఎస్ నాయకులు వారం రోజులుగా తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ పాటించడం లేదని, తెలంగాణ తల్లి, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేస్తామని సోమవారం క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లగా, అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, వారిని అడ్డుకోగా, కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యకర్తలు ఒకరినొకరు తోపులాడుకున్నారు. అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు ఇరువర్గాలను లాఠీచార్జి చేసి చెల్లాచెదురు చేశారు. అంతేగాక ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలను ఠాణాకు తరలించారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

## : అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య !

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించు కునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గట్టెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవనీ, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# నవయుగ వైతాలికులు సంగ సంస్కర్త "కందుకూరి వీరేశలింగం పంతులు"

- చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ కొత్త - పుస్తకం కొనుక్కో అనే మాట అన్నది వీరేశలింగం గారు

- వంద మాటలు చెప్పడం కంటే ఒక్క పని చేసి చూపడం మేలు అన్న

కందుకూరి వీరేశలింగం పంతులు తెలుగు జాతికి నవయుగ వైతాలికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు,తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుపమానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా,హేతువాదిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది.ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా వీరేశలింగంకు అనేక విశిష్టతలు ఉన్నాయి. అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన వ్యక్తి ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా వీరేశలింగంకు అనేక విశిష్టతలు ఉన్నాయి. అనేక విషయాలలో అందరుకి ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన వ్యక్తి కందుకూరి.

ఆయనకున్న ఇతర విశిష్టతలు:
మొట్టమొదటి వితంతు వివాహం జరిపించిన వ్యక్తి
మొట్టమొదటి సహవిద్యా పాఠశాలను ప్రారంభించాడు
తెలుగులో మొదటి స్వీయ చరిత్ర ఆయనదే
తెలుగులో తొలి నవల రాసింది ఆయనే
తెలుగులో తొలి ప్రహసనం రాసింది కందుకూరి
తెలుగుకవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి
విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయిత

ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగంతోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసాడు.తాను నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన వ్యక్తి ఆయన. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేసాడు.వీరేశలింగం హేతువాది .ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషిలతో పెనవేసుకు పోయిందిబీ ఒకదానినుండి మరో దానిని విడదీసి చూడలేము. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి తన సంస్కరణాభిలాషను నిరూపించుకున్నాడు.

తన దేహము తన గేహము
తన కాలము తన ధనంబు తన విద్య జగ
జ్జనులకే వినియోగించిన
ఘనుడీ వీరేశలింగకవి జనులార!

చిలకమర్తి లక్ష్మీనరసింహం వీరేశలింగం గురించి ఇలా అన్నాడు: ఇది వీరేశలింగం సమాధిపైఈ నాటికీ కనుపిస్తుంది.

1848 ఏప్రిల్ 16వ తేదీన సుబ్బారాయుడు, పున్నమ్మ దంపతులకు జన్మించారు. నాలుగేళ్ల వయసులో తండ్రి చనిపోయారు. 'నాలుగైదు సంవత్సరముల ప్రాయము వచ్చు వఱకును నన్నుఁ గూర్చి చెప్పకోవలసిన దేదియు నాకు స్ఫురణకు రాలేదు' అని స్వయంగా ఆయనే తన 'స్వీయచరిత్రము' మొదటి ప్రకరణంలో రాసుకున్నారు.తండ్రి మరణం, తల్లి ప్రేమ %ా% ఇవి రెండే పంతులుగారి తొట్టతొలినాళ్ల జ్ఞాపకాలు! కొడుకుపై తల్లికి ఎంత ప్రేమంటే%ా% ఇలాంటి ప్రేమ ఏ తల్లికీ ఉండకూడదని వీరేశలింగం పంతులు కోరుకున్నంత!!.

అన్నమెంత యెక్కువగాఁ దిన్ననంత బలియుదురన్న నమ్మకము కలదయి యజ్ఞానము చేత నా ప్రియమాత నన్ను శీఘ్రముగా బలిపింపవలెనన్న యుత్కంఠతోను, సచ్చింతతోను నాకన్నమెక్కువగాఁ బెట్టి నోటిలోని ముద్దను మ్రింగకున్నప్పుడు మిరెపుకాయలగుండ నా నాలుకకు రాచుచుండుటయు, నోటిలోని ముద్ద మ్రింగి కారముచే నే నేడ్చినప్పుడు నెత్తి మీఁద మొట్టుచుండుటయు నెందుచేతనో కాని నేడు జరిగినట్టుగా నా మనస్సున దృఢముగా నాటుకొని యిప్పటికిని మఱపునకు రాకున్నవి. బిడ్డలయందలి యతిప్రేమచేతఁ దల్లు లెప్పుడు నిట్టియవివేక కార్యములను జేయకుండుదురు గాక ' అని పంతులుగారు అదే మొదటి ప్రకరణంలో వాపోయారు!

ఎవరి జీవితపు తొలి జ్ఞాపకమైనా అమ్మ ముద్దుతోనో, అమ్మ పెట్టిన ముద్దతోనో ఆరంభం అవుతుంది. పంతులుగారికీ అంతే. అయితే ఆయనకు అమ్మ ముద్దు కన్నా ముందు తన తండ్రి అకస్మాత్తుగా ఒకానొక రోజు నుండి కనిపించకపోవడం స్ఫురణకొస్తుంది. అలాగే %-% వేళకింత ముద్ద పెట్టేందుకు లేకుండా ఒకానొక రాత్రి తన అర్ధాంగి తనను విడిచి వెళ్లిపోవడం గుర్తుకొస్తుంది.జీవితం మొదలయ్యే ప్రత్యేక సందర్భాలు, ప్రత్యక్ష క్షణాలు కొన్ని ఉంటాయి. లంకంత ఇల్లుందని జీవితం మొదలు కాదు. పెద్ద బంధుగణం ఉందని మొదలు కాదు. గొప్ప చదువు, మంచి ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్, ఫ్యాన్ కింది టేబుల్%ా% ఇవేవీ జీవితాన్ని మొదలుపెట్టవు. పెట్టినా అది పెట్టుడు ముహుర్తంలా 'పెట్టుడు జీవితం' అవుతుంది తప్ప జీవితం అవదు.కందుకూరి వీరేశలింగం జీవితం అనేక సంఘర్షణలతో, అనేక సందర్భాలతో, అనేక క్షణాలతో మొదలైంది.

ఆడపిల్లల్ని చదువుకోనివ్వరెందుకు?
అడుగు బయటికి పెట్టనివ్వరెందుకు?
చిన్న వయసులో భర్త చనిపోతే మళ్లీ పెళ్లి చేయరెందుకు?
లంచం ఇవ్వకుండా ఉద్యోగం రాదెందుకు?
కులమతాల అడ్డుగోడలెందుకు?
అబద్ధాలెందుకు? అవినీతి ఎందుకు?
కళ్ల ముందే నచ్చని విషయాలు జరుగుతుంటే మనుషుల్లో ఇంత మౌనం ఎందుకు?

అన్నీ ఆలోచనలే వీరేశలింగానికి. వాటిని పట్టుకుని సంఘంతో గొడవకు, ఘర్షణ దిగాడు.


పదేళ్ల వయసు వరకు%ా% అతడి జీవితం బాగుంది. పదేళ్ల తర్వాత %-% సమాజంలో స్త్రీలు, పిల్లల జీవితం బాగోలేదన్న విషయం కొద్దికొద్దిగా అర్థమౌతున్న కొద్దీ అతడి జీవితమూ బాగోలేకుండా పోయింది!

ఏం చేసి వీళ్లను కాపాడాలి? చిన్న వయసుకు పెద్ద సమస్య! వీరేశలింగం తన ఐదో యేట బడిలో చేరి నేర్చుకున్నవి%ా% బాల రామాయణం, ఆంధ్రనామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కల్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం. పన్నెండో ఏట నుంచీ పూర్తిగా ఇంగ్లీషులోకి వచ్చేశాడు. ఇంగ్లిష్ పుస్తకాలు, ఇంగ్లిష్ భావాలు, ఇంగ్లిష్‌లో సంభాషణలు. సిలబస్‌తో పాటు అతడు కేశవ్ చంద్రసేన్ పుస్తకాలు చదివాడు. బెంగాల్ రచయిత అతడు. స్త్రీని స్థిమితంగా ఉంచలేని సమాజం అది ఎంత ఆధునికమైనదైనా, నాగరికమైనది కానే కాదని చంద్ర సేన్ రాశాడు. అది పట్టేసింది వీరేశలింగాన్ని. తను అనుకుంటున్నదే ఆయనా రాశాడు!

అప్పుడప్పుడే లోకాన్ని చూస్తున్నాడు వీరేశలింగం. ఘోరంగా ఉంది. చాలా ఘోరంగా! ఎవరి స్వార్థం వారిదే. ఎవరి నమ్మకాలు వారివే. ప్రజలారా మారండి అని వ్యాసాలు రాశాడు. ఉపన్యాసాలు ఇచ్చాడు.ఎవరూ మారలేదు. వీడెవరో పిచ్చివాడు అనుకున్నారు. కొత్త పిచ్చోడు అనుకున్నారు. రాజారామ్మోహన్ రాయ్‌ననీ, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్‌ననీ అనుకుంటున్నాడేమో అన్నారు. ఇది బెంగాల్ కాదు, ఆంధ్రదేశం బ్రదర్ అని హితవు చెప్పారు.

వీరేశలింగానికీ సమాజానికీ పడదం లేదు. సమాజం అతడికన్నా బలమైనది. అంతకన్నా మొండివాడు వీరేశలింగం. ఉపాధ్యాయుడుగా అతడు శక్తిమంతుడు. ఒక తరాన్ని మలచగలడు. పత్రికా సంపాదకుడిగా అతడు శక్తివంతుడు. భావ విప్లవం తేగలడు. కానీ తరాన్ని మలచడానికి, విప్లవం రావడానికి సమయం పడుతుంది. అప్పటివరకు బాల్యవివాహాల బలిపీఠాల నుంచి చిన్నారులను రక్షించేదెలా? బాల వితంతువుల యవ్వనాన్ని భద్రపరిచేదెలా? సమాజం ఉలిక్కిపడి లేచేలా గట్టి దెబ్బ వేయాలి అనుకున్నాడు వీరేశలింగం.

ఆ దెబ్బ ఎంత గట్టిగా ఉండాలంటే %-% ఊరూరూ తిరిగి, వీధి వీధి తిరిగి తనకు తగిలిన గాయాన్ని ఈ దురాచార సమాజం ఏడ్చుకుంటూ చూపించుకోవాలి.పంతులుగారికి అప్పటికే రాజమహేంద్రవరం నిండా, ఆంధ్రదేశం నిండా శత్రువులు మొనదేలిన రాళ్లలా తయారై ఉన్నారు. విజయనగరం మహారాజుగారి బాలికల పాఠశాల ప్రాంగణంలో రెండు నెలల వ్యవధిలో ఆయన ఇచ్చిన రెండు స్పీచ్‌లు సంప్రదాయాల తాళాలు బద్దలు కొట్టి, ఇళ్లలో చొరబడి, వితంతు బాలికల కోసం వెదకడం మొదలుపెట్టాయి. ఎక్కడ చూసినా అదే చర్చ. ఆయనదే రచ్చ!ఎవరయ్యా ఈ త్రాష్టుడు. విలువల్ని భ్రష్టుపట్టించడానికే పుట్టాడా ఈ రాజమహేంద్రవరంలో?, ఒక పెళ్లి చాల్లేదా సంఘ సంస్కర్త గారికి! వితంతువులను ఉద్ధరించే పేరుతో ఊరిమీద పడ్డాడు!!, వీడిదసలు బ్రాహ్మణ పుట్టకేనా? సభల్లో ఏం కూస్తున్నాడో విన్నారా?" వీరేశలింగం కనిపిస్తే పట్టుకుని కుళ్లబొడిచేయాలన్నంత కోపంతో ఉంది ఊరువాడ. 'మనవాళ్లు పూర్వాచార పరాయణులగుట చేత నీతిబాహ్యమైన గూఢ వ్యభిచారమునైన నంగీకరింతురుగాని, యాచార విరుద్ధమైన ధర్మవివాహము నంగీకరింపరు' అని వీరేశలింగం ఏమాత్రం మొహమాటం లేకుండా, మర్యాద లేకుండా సభల్లో ఉపన్యసించడం పెద్దపెద్దవాళ్లకు ఆగ్రహం తెప్పించింది.వీరు 27 మే 1919 లో మరణించారు ప్రతీ ఒక్కరు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలి వీరి రచనలు అధ్యయనము చేయాలి



కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా
9848445134

మే 27 కందుకూరి వీరేశ లింగం వర్ధంతి సందర్భం గా

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదా గద్దె దిగాలి: బిజెపి ధర్నా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదా క్షమాపణ చెప్పి, ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనర్ధన్, మెంగని మహేందర్, చిట్నేని శ్రీనివాస రావు, బాధ నరేష్ , వరి వెంకటేష్, ఎదూనూరి గోపీ, కోల కృష్ణ, చీకోటి మహేష్, పొన్నాల సత్యం రెడ్డి, బత్తుల గణేష్, శివ, దేవరాజు, మీస శంకర్, ఊరడి రాజు, మోహన్, బాల్ రెడ్డి, దిటి సత్తయ్య, రమేష్, మీస శ్రీను, మద్దికుంట రమేష్, అజయ్, పెంటం నరేష్, పరకాల వేణు, రఘు, ప్రశాంత్, పద్మ, మహేశ్వరి పాల్గొన్నారు.



# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి చేయాలి

## :కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## ఇందూరు అక్షర లక్ష్మి' యాప్ ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి

## రాష్ట్రంలోనే తొలిసారిగా యాప్ రూపకల్పన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి' పేరుతో రూపొందించిన యాప్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరి ంచారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా యాప్ ను రూపొందిం చడం పట్ల కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో సుమారు 3.40 లక్షల మంది సభ్యులు కొనసాగు తున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ద్వారా సీ.సీలు, వీ.ఓ.ఏ ల సహాయంతో ప్రతి ఎస్.హెచ్.జీ సభ్యురాలి విద్యా సంబంధిత వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరక్ష రాస్యులుగా గుర్తించ బడిన వారికి అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి లోపు చదువుకున్న వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో మహిళల అక్షరాస్యత 55 శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళా అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చి నెలలో జరిగే ఓపెన్ టెన్త్,





ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, ఏ.పీ.డీ రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్ రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 106 ఫిర్యాదులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సజ్జ పంట స్థితిగతులపై క్షేత్రస్థాయి పరిశీలన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

గత ఐదు రోజులుగా కురిసిన వర్షాల ప్రభావంతో పంటల స్థితిగతులపై సోమవారం ఆర్మూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో ఏఓ అన్నం హరికృష్ణ సిబ్బంది కలిసి, సజ్జ పంటలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ నిషికాంత్, రైతులు అల్లం నరేష్, ఇజప్, రాజమల్లు పాల్గొన్నారు.



# ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రహిమతుల్లా?

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

ఆత్మకూరు వనపర్తి జిల్లా.



ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అనుచరుడు ఎం. డి. రహిమతుల్లాకు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చెర్మెన్ పదవి ఖాయం అయినట్లు విశ్వాసనీయ సమాచారం. అమరచింత పట్టణానికి చెందిన మాజీ ఎంపీటిసి కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు ఎస్. ఎం. అయూబ్ ఖాన్ మార్కెట్ చైర్మన్ పదవిని ఆశించారు. ఆత్మకూరు మండల పరిధి మేడేపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి మార్కెట్ చైర్మన్ పదవిని ఆశించారు. వీరి ముగ్గిరిలో ఆత్మకూరు పట్టణానికి చెందిన రహిమతుల్లా పేరు మార్కెట్ చెర్మన్ గా ఖాయమైనట్లు తెలిసింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

నిజామాబాద్ జిల్లా బాల్కొండ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఇద్దరి నిందితులకు ఆర్మూర్ కోర్టు న్యాయమూర్తి గట్టు గంగాధర్, రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని సోమవారం ఎస్సై బి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# దాడులు చేసుకోవడం సమంజసం కాదు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట దాడులు చేసుకోవడం సమంజసం కాదని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాల్లో దాడులు చేసుకోవడం తెలంగాణ సంస్కృతి కాదని అన్నారు. ప్రజల్లో తప్పుడు సందేశం వెళ్తుందని, చులకన భావం ఏర్పడుతుందన్నారు.

# ప్రజావాణి 182 దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.



# ఎమ్మెల్యే, ఎంపీ ని విమర్శించే అర్హత సమ్మయ్య కు లేదు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

ఐఎన్టియుసి నాయకుడు కాంపల్లి సమ్మయ్య ఎమ్మెల్యే, ఎంపీ, వివేక్ వెంకట్ స్వామి, వంశీ కృష్ణుల పై చేసిన వాక్యాలు అవాస్తవమని వాస్తవం తెలుసుకొని మాట్లాడాలని తెలుపుటకు కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ, జిల్లా నాయకులు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా నాయకులు సోతుకు సుదర్శన్, పుల్లూరు లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ ఐఎన్టియుసి నాయకుడు కాంపల్లి సమ్మయ్య విమర్శించినట్లుగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి, పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు వంశీకృష్ణ లు ఎస్సీ వర్గీకరణకు ఎప్పుడు వ్యతిరేకంగా మాట్లాడలేదని మాలలకు రిజర్వేషన్లలో తగినంత ప్రాతినిత్యం కల్పించాలని మాత్రమే తెలిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే వెంట తిరుగుతూ వారికి వ్యతిరేకంగా మాట్లాడడం పత్రిక ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యే,



ఎంపీ లు దళితుల్లో చీలిక తెస్తున్నారని అసత్య ఆరోపణ చేయడం దేనికి సూచనో అర్థం కావడం లేదని అన్నారు. ఇకముందు ఎమ్మెల్యే, ఎంపీ ని గాని విమర్శించడం మానుకోవాలని ఇలాంటివి మళ్లీ పునరావృతం అయితే కాంగ్రెస్ నాయకులు ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నిరువట్ల శ్రీనివాస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్, గుడ్ల రమేష్, ఎండి పాషా, కనకం రాజు, ఎండి సుక్కుర్, తిరుమల ఉదయ్ మాయ తిరుపతి దుర్గం ప్రభాకర్ బండి శంకర్ గౌడ్ బుర్ర ఆంజనేయులు అందుగుల లక్ష్మణ్ ఎర్ర రాజు, ఆలంశంకర్, సురేందర్, జావీద్, ఇసాక్, లక్ష్మణ్, సామ్యూల్ వీరన్న, వెంకటాద్రి, అంజి, ఆడెపు వేణు, పాని తదితరులు పాల్గొన్నారు.

# సూరారం కార్పోరేటర్‌పై కేసు

హైదరాబాద్,మే26(సమయజ్యోతి):

ఆర్థిక లావాదేవీల్లో జోక్యం చేసుకొని బెదిరించారంటూ జీహెచ్ఎంసీ పరిధిలోని సూరారం కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదైంది. కోర్టు అనుమతితో ఆయనపై కేసు నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. ఇల్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలంటూ అంజన్ గౌడ్ అనే వ్యక్తిని కార్పొరేటర్ బెదిరించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంజన్ గౌడ్ మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించాడు. అంజన్ గౌడ్‌ను కాపాడిన పోలీసులు కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

## వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి పాల్గొన్నారు.



## బడి బాట సన్నాహక సమావేశం

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండు శేఖర్ అధ్యక్షతన గ్రామంలో గల నాలుగు అంగన్వాడీ టీచర్లతో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశం ఉదేశ్యం జూన్ 1నుండి ప్రారంభం అయ్యే బడి బాట కార్యక్రమము విధి విధానాలు మరియు సెంటర్ వారిగా విద్యార్థుల నమోదు, ఇంటింటి సందర్శన తదితరులు విషయాలు కూలంకషంగా చర్చించి, అంగన్వాడీ టీచర్ల సూచనలు సలహాలు తీసుకొన్నారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఈ సారి బడి బాట కార్యక్రమము రోజు వారి షెడ్యూల్ ప్రకారం చేద్దామని, అడ్మిషన్ల కొరకు ప్రతి ఇంటికి వెళదామని, అందరు సమిష్టిగా కృషి చేసి బడి బాట కార్యక్రమమును విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశానికి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.




## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారుబొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే జిఎంఆర్ 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు పది లక్షల రూపాయల విరాళం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణాలు డివిజన్ల పరిధిలో సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించినట్లు తెలిపారు పురాతన ఆలయాలను సైతం జీర్ణోద్ధారణ చేస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్కరిలో దైవం భక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని భవిష్యత్తులోనూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారుఈ కార్యక్రమాల్లో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి తాజా మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు గ్రామ పుర ప్రముఖులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## మంత్రి పదవి ఇస్తానంటే బిజెపిలోకి జంప్

### కూతురు కావ్యతో సహా కడియం దూకేస్తారు

### మాజీమంత్రి తాటికొండ రాజయ్య వ్యాఖ్య

**జనగామ,మే26(సమయజ్యోతి):**

కేంద్ర మంత్రి పదవి వస్తుందంటే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో సహా ఆయన మళ్లీ కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరడం ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. లింగాల గణపురం లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ పక్క అప్పు పుట్టడం లేదని, తనను చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా కేంద్రం చూస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తుంటే.. ఇక్కడ కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గానికి రూ.కోట్లాది తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. రాజకీయంగా భిక్ష పెట్టిన ఎన్టీ-ఆర్‌ను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు చంకన చేరాడని, ఆ సమయంలో రామారావుపై చెప్పులు విసిరిన ఘనుడు కడియం అని అన్నారు.ఆ తర్వాత మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబును కాదని ద్రోహం చేసి బీఆర్ఎస్లో చేరాడని పేర్కొన్నారు. ఇక్కడ కూడా కేసీఆర్ ఎంపీగా, ఎమ్మెల్సీగా, డిప్యూటీ- సీఎంగా కూతురుకు ఎంపీ టికెట్ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్కు రూ.200 కోట్లకు అమ్ముడుపోయి కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశాడని మండిపడ్డారు.

# హిందీ సాహితీ సేవ కోసం భవనాన్ని కేటాయించండి.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి హిందీ సేవా సమితి సభ్యుల వినతి....

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లాలో 50% పైబడిన హిందీ భాషా ప్రేమికులు సాహితీవేత్తలు ఉన్నారు. కావున సాహితీ కార్యక్రమాల నిర్వహణ మరియు హిందీ సాహిత్య లైబ్రరీ కొరకు హిందీ భవన్ కోసం ఒక భవనాన్ని కేటాయించాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే నేతృత్వంలోని హిందీ ప్రేమికుల బృందం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో హిందీ భాష సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కోశాధికారి చంద్రశేఖర్ అంబేకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రాగి సాంబన్న, కార్యవర్గ సభ్యులు జావేద్ అలీ, భీమావు తో పాటు ప్రముఖ బహుభాషా కవి మధుబావల్కర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎం.పీ మరియు ఎమ్మెల్యేలు సెప్టెంబర్ 20న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన "హిందీ దివస్" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు "హిందీ భవన్" ని తప్పకుండా హిందీ భాషా ప్రేమికుల కోసం



కేటాయిస్తామని మాటిచ్చారని జిల్లా కలెక్టర్ గారికి హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే గుర్తు చేశారు. అలాగే హిందీ భవనాన్ని కేటాయించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇచ్చిన సిఫారసు ఉత్తరాన్ని కూడా జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఇటీవల జిల్లాను అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్నందుకుగాను ముఖ్యంగా నార్నూర్ బ్లాక్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి కేంద్రం దృష్టిని ఆకర్షించిన ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నందులకు గాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను హిందీ భాషా సేవా సమితి సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# అచ్చంపేట అభివృద్ధి పథంలో కీలక ముందడుగు..భట్టి విక్రమార్క

**సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట**

అచ్చంపేట నియోజకవర్గంలో నేడు పలు విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి తో కలిసి ప్రారంభించడం జరిగింది.వంగూర్ మండలం, పోల్కంపల్లి గ్రామంలో ?25 కోట్లతో 132/133 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన.అచ్చంపేట మండలం బొమ్మన్ పల్లి గ్రామంలో ?1.82 కోట్లతో మరియు పదర మండలంలో ?1.73 కోట్లతో నిర్మించిన 132/33 %ఖఎ ఒ 33/11 ఖఎ% సబ్ స్టేషన్ ప్రారంభం చేసిన డిప్యూటీ సీఎం.33/11 %ఖఎ% సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన బకారం, లింగాల మండలం ?2.24 కోట్లు,గట్టు తుమ్మెన్, బల్మూర్ మండలం ?2.54 కోట్లు. కాంసాని పల్లి, ఉప్పునుంతల మండలం ?2.49 కోట్లు. ఉల్పర, వంగూర్ మండలం ?2.74 కోట్లు. సింగారం, అచ్చంపేట మండలం ?1.99 కోట్లు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడగా నల్లమల్ల ప్రాంతంను అభివృద్ధి చేస్తామని గత



కొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి సమావేశంలో చెప్పడం జరిగింది. మాట నిలబెట్టుకోవడానికి నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు ఈరోజు పలు కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. అదే విధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు మాట్లాడగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పగా గత ప్రభుత్వం నల్లమల్లను లూటీ చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి , ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి , మైనార్టీ ఛైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గారు రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు ఛత్రు నాయక్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు : డిఆర్డిఓ పిడి శేషాద్రి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

చందుర్తి మండలంలోని రైతుల నుంచి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని డీఆర్డీఓ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో, చందుర్తిలో కొందరు వ్యక్తులు కావాలనే ధర్నా చేశారని పేర్కొన్నారు. మండలంలో సరస్వతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, కేంద్రంలో ప్రతిరోజు నాలుగు కాంటాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 283 మంది రైతుల నుంచి 31,150 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనిలో 29, 349 క్వింటాళ్లు రైస్ మిల్లులకు తరలించామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రం పరిధిలో దాదాపు 20 మంది రైతుల ధాన్యం ఇంకా సేకరించాల్సి ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేసి రైస్ మిల్లుకు తరలించి కేంద్రాన్ని మూసివేయనున్నామని అక్కడి ఐకేపీ చందుర్తి మండల బాధ్యులు పి మమత, ఎం మంజుల, ఎం వినోద తెలిపారని వివరించారు. కానీ చందుర్తి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయిన చోట మొలకెత్తిన కొంత ధాన్యం, కొందరు రైతులను తీసుకెళ్లి చందుర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేశారని, ఇప్పటికే పలుమార్లు ఇలాగే చేశారని గుర్తు చేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ప్రకారంగా సీరియల్ ప్రకారంగానే రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు.జిల్లాలో



సజావుగా ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేవని డీఆర్డీఓ తెలిపారు. జిల్లాలో మొత్తం 242 కేంద్రాల్లో 35,902 మంది రైతుల నుంచి 2,40,695 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. రూ. 558 కోట్ల విలువైన ధాన్యం సేకరించామని తెలిపారు.

# కవిత లేఖ ఎఫెక్ట్

## బిజెపిపై విమర్శలకు దిగిన కెటిఆర్

## చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## తెలుగు వర్సటీ కోర్సులకు అడ్మిషన్లు

### నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు

# చుక్కెదురు

**హైదరాబద్,మే26(సమయజ్యోతి):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

## ఒంటరి మహిళ దారుణ హత్య

**సంగారెడ్డి,మే26(సమయజ్యోతి):**

సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు-చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణి(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

## గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

### ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి

**కోనసీమ,మే26(సమయజ్యోతి):**

కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళుతుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంతైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. గల్లంతైన యువకుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు.. యువకుల గల్లంతుపై అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. బాధిత కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధైర్యం చెప్పారు..

## పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

### ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ,మే26(సమయజ్యోతి):**

పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లకు హెచ్చరిక

## హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

**హైదరాబాద్,మే26(సమయజ్యోతి):**

రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందు గానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురు వారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశ ముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం



భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్ ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది. వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## గాజాపై మరోమారు వైమానిక దాడి

### పాఠశాలపై దాడిలో 40మంది మృత్యువాత

**న్యూఢిల్లీ,మే 26(సమయజ్యోతి):**

గాజాలో తాజాగా జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పాఠశాలపై జరిగిన ఈ దాడి కారణంగా 40 మంది మరణించారు. ఈ దాడి గాజా నగరంలోని ఒక పాఠశాలపై జరిగింది. ఇక్కడ పలు కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఈ పాఠశాలలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందని పేర్కొంది. అయితే ఈ వాదనపై స్థానికులు, అంతర్జాతీయ సంస్థలు సందేహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో మరణించిన వారిలో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ దాడి గాజాలోని ఒక రద్దీ ప్రాంతంలో జరిగింది. అక్కడ పాఠశాలలు తరచూ ఆశ్రయ కేంద్రాలుగా ఉన్నాయి. స్థానిక ఆసుపత్రుల నివేదికల ప్రకారం, ఈ దాడిలో 40 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులలో భయాందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే పాఠశాలలు సాధారణంగా సురక్షిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి. ఈ దాడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినట్లు- విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సామాన్య పౌరులు, ముఖ్యంగా పిల్లలు ఈ హింసలో బాధితులయ్యారు.ఈ ఘటన గాజాలోని జన జీవనాన్ని మరింత దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గాజా స్ట్రిప్, దశాబ్దాలుగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హమాస్, గాజాను నియంత్రించే సైనిక సంస్థ ఇజ్రాయెల్‌తో దీర్ఘకాల విభేదాలను కలిగి ఉంది. ఈ విభేదాలు తరచూ హింసాత్మక ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఇందులో ఇజ్రాయెల్ వైమానిక దాడులు, హమాస్ రాకెట్ దాడులు ప్రధానమైనవి. తాజా దాడులు ఒక స్థానిక పాఠశాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ ఘర్షణ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయింది.ఐక్యరాష్ట్ర సమితిసహా ఇతర మానవ హక్కుల సంస్థలు ఈ దాడిని ఖండించి, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ సమయంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా దాడి చిత్రాలను పంచుకుంటు-న్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఘర్షణ దశాబ్దాలుగా కొనసాగుతోంది. గాజా స్ట్రిప్, హమాస్ నియంత్రణలో ఉన్న ప్రాంతం కాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలకు, హమాస్ మధ్య తరచూ ఘర్షణ కేంద్రంగా మారింది. తాజా దాడులు హమాస్ నుంచి ఇజ్రాయెల్ ప్రతిస్పందనగా నిర్వహించినట్లు- తెలుస్తోంది. ఈ దాడి గాజా ప్రజల జీవన పరిస్థితులపై మరింత ప్రభావం చూపించింది. ఇప్పటికే ఆర్థిక ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత, నిరంతర హింసతో సతమతమవుతున్న గాజా ప్రజలు, ఈ దాడి వల్ల మరింత బాధలను ఎదుర్కొంటున్నారు.

## బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

### యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు

**న్యూఢిల్లీ,మే 26(సమయజ్యోతి):**

మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

## చురుకుగా కదులుతున్న నైరుతి

### బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

**హైదరాబాద్,మే 26(సమయజ్యోతి):**

నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది.ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు- రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు-, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు-, సముద్ర తీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

## కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

### చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు

**కాళేశ్వరం,మే26(సమయజ్యోతి):**

కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు-చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.



# ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

## ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న పదేపదే ఎన్నికలు

## వన్ నేషన్-వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్

చెన్నై,మే26(సమయజ్యోతి):



ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్దుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లు-గా ప్రతిపక్ష పార్టీలు వ్యవ హరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళిసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పా-టైంది.

# 60 లక్షల రూపాయలతో బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాల ఆధునీకరణ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 60 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆధునికరిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాలలను పరిశీలించారు సమస్యలను స్వయంగా పరిశీలించారు క్రీడా ప్రాంగణంలో సౌకర్యాలు లేకపోవడం మూలంగా విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారుఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 60 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పాఠశాలను ఆధునికరించినందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ప్రధానంగా పాఠశాలకు పూర్తిస్థాయిలో రంగులు వేయడంతో పాటు గ్రౌండ్ లెవెలింగ్ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ బ్యాడ్మింటన్ ఫుట్ బాల్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి చంద్రారెడ్డి తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజవర్గం జిన్నారం మండల పరిధిలోని అందూరు గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరువు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ చేతుల మీదుగా సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ పోస్టర్ విడుదల...

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

హనుమకొండ గోపాలపురానికి చెందిన ప్రముఖ చిత్రకారిణి సాగంటి మంజుల మూడు సంవత్సరాలుగా ఎందరో చిన్నారులకు చిత్రలేఖనం లో శిక్షణ ఇస్తూ, వారికి మెళకువలు నేర్పిస్తూ, ప్రతి నెల చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ, టి టి సి డ్రాయింగ్ అభ్యర్థులకు శిక్షణ ఇస్తూ, సమ్మర్ క్యాంప్ లు నిర్వహిస్తూ, ఫైన్ ఆర్ట్స్ లో డిప్లొమా దూర విద్యా కోర్సు అందిస్తూ కళామతల్లికి సేవ చేయడానికి స్థాపించించిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు జూన్ ఒకటో తేదీన నిర్వహిస్తున్న 23 వ డ్రాయింగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య గారు విడుదల చేశారు. ఇటీవల పహల్గంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాన్ని, సేవా నిరతిని, వారు దేశానికి చేస్తున్న సేవని చిన్నారులకు తెలిసేలా, వారిలో దేశభక్తిని పెంచేలా "జై జవాన్ ( సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ)" అనే అంశం పై డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల తెలిపారు... దేశభక్తిని పెంచేలా, చిన్నారుల్లో ఉన్న చిత్ర కళ ని ప్రోత్సహించేలా అకాడమీ నిర్వహిస్తున్న పోటీల్లో చిన్నారులంతా పాల్గొనాలని, కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడారు.



# క్రిమినల్‌ను పట్టుకోవడానికి వెళ్లి మృత్యువాత

## కానిస్టేబుల్‌పై దుండగుల కాల్పులు

న్యూఢిల్లీ,మే26(సమయజ్యోతి):

ఘాజీయాబాద్‌లో వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకోడానికి వెళ్లిన నోయిడా పోలీసు బృందంపై నేరస్థుడి సహచరులు కాల్పులు జరుపగా ఓ 28 ఏళ్ల కానిస్టేబుల్ చనిపోయాడు. మసూరి ప్రాంతంలోని నహల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నోయిడాలోని ఓ దోపిడి కేసులో ఖదీర్ కావలసిన నేరస్థుడు. అతడిని పట్టుకోడానికి పోలీస్ బృందం వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. తలకు తుపాకీ గాయం కావడంతో కానిస్టేబుల్ సౌరభ్ కుమార్ దేశ్‌వాల్‌ను యశోద ఆసుపత్రికి తరలించగా, ఆయన అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. కానిస్టేబుల్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని గౌతం బుద్ధా నగర్ కమిషనరేట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు సచిన్ రాథి, ఉదిత్ సింగ్, సుమిత్, నిఖిల్ కూడా గాయపడ్డారు. ఇదిలావుండగా గౌతం బుద్ధ నగర్ కమిషనర్ లక్ష్మీ సింగ్ తన జీతం నుంచి లక్ష రూపాయలను దేశ్‌వాల్ కుటు-ంబసభ్యులకు ప్రకటించారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ తన జీతం నుంచి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తారని కూడా తెలిపారు. కాగా గందరగోళం పరిస్థితిలో ఖదీర్ తప్పించుకున్నాడు, అయితే అతడిని తర్వాత మళ్లీ పట్టు-కున్నారు. ఇప్పుడు కస్టడీలోనే ఉన్నాడు. అతడిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పోలీసులపై దాడిచేసిన ఖదీర్ సోదరుడు ఆదిల్, ఇంకా దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# రాజస్థాన్ కోటలో మరో విద్యార్థి ఆత్మహత్య

జయపుర,మే26(సమయజ్యోతి):

పోటీ పరీక్షల శిక్షణకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 18 ఏళ్ల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. 2025లో ఇది 15 వ ఘటన కాగా, ఈ నెలలోనే రెండో ఆత్మహత్య. పోలీసుల కథనం ప్రకారం , జమ్ముకశ్మీర్‌కు చెందిన 18 ఏళ్ల విద్యార్థిని జీషాన్ నెల క్రితం కోటాకు వచ్చి.. ప్రతాప్ చౌరాహా ప్రాంతంలో పేయింగ్‌గెస్ట్‌గా ఉంటూ నీట్‌కు సిద్ధమవుతోంది. ఆదివారం సాయంత్రం ఆమె తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడింది. తరువాత వారు తిరిగి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించక పోవడంతో విద్యార్థి స్నేహితురాలికి కాల్ చేశారు. ఆమె జీషాన్ గది వద్దకు వెళ్లగా లోపలి నుంచి గడియ వేసి ఉండడంతో ... ఇతరుల సాయంతో తలుపులు పగులగొట్టారు. అక్కడ ఆ విద్యార్థిని ఉరి వేసుకొని ఉండడంతోవెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నీట్ అభ్యర్థి మే 3 న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల విద్యార్థుల బలవన్మరణాల కేసుపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు కోటా లోని పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది. ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీసింది. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.

# తడిసిన ధాన్యం కొనాల్సిందే

## ఆమనగల్లులో రైతుల ఆందోళన

రంగారెడ్డి,మే26(సమయజ్యోతి):

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదుట సోమవారం రైతులు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో కొనుగోల పక్రియ మందకొడిగా సాగుతోందదని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్‌కి తీసుకువచ్చిన ధాన్యాన్ని నెలలకొద్దీ కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తుతున్నాయని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకుంటు-న్నా వారిని పట్టించుకోవడం లేదంటూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్య నాయక్ ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్, సీతారాం రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. ఒకానొక విషయంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, పార్టీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల ధర్నా నేపథ్యంలో శ్రీశైలం???హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పత్యా నాయక్‌ను కల్వకుర్తి మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ ఎంపిటిసి సరిత పంతు నాయక్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్ తదితరులు పరామర్శించారు.

# గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

## ఎసిబికి-చిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్

ఖమ్మం,మే26(సమయజ్యోతి):

ఓ రైతు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్ట్రార్‌కు కార్యాలయంలో అందిస్తుండగా వారిద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

## కెటిఆర్‌కు ఎసిబి నోటీసుల

హైదరాబాద్,మే26(సమయజ్యోతి):

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే కెటిఆర్ కార్యాలయంలో సిఎం ఫోటో పెట్టే యత్నం

## సిరిసిల్లలో కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహి

రాజన్నసిరిసిల్ల,మే26(సమయజ్యోతి):

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తింది. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను క్యాంపు కార్యాలయంలో పెట్టేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను, బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో రెండు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, పరస్పర దాడులు చోటు- చేసుకున్నాయి. కొందరికి గాయాలు కూడా అయ్యాయి. ఉద్రిక్త పరిస్థితుల మధ్య వెంటనే స్పందించిన పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.ఘటన సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా, కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ ఎదురుపడ్డారు. ఇదంతా ఒక్కసారిగా జరిగిపోయి ఆ ప్రాంతంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టించింది. ఇటీవలి కాలంలో ప్రోటోకాల్ అంశం మీద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేటీ-ఆర్ క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టాలని పట్టు- పట్టడంతో ఈ ఘటన తలెత్తింది. ప్రస్తుతం కేటీ-ఆర్ క్యాంపు కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో జమ్మికుంట రూరల్ పోలీస్ సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశం

**జమ్మికుంట సమయజ్యోతి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం నాడు జమ్మికుంట రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులకు కీలక సూచనలు చేశారు.

**ముఖ్య సూచనలు:**

లిపిటిషన్ల నిర్వహణ:పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలి. పర్యవేక్షణ: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచుగా సందర్శిస్తూ ఎస్సైల పనితీరును పర్యవేక్షించాలి. ప్రతి నెల పోలీస్ స్టేషన్ వారీగా సర్కిల్ స్థాయిలో నేర సమీక్షలు నిర్వహించాలి. శాంతిభద్రతలు: ఆకస్మిక శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాఠీ, హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి.

పోలీస్ స్టేషన్ ర్వహణ:ఎస్‌హెచ్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. రికార్డుల నిర్వహణ, కేసుల వివరాలను సీసీటీఎన్‌ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలి.

పెండింగ్ కేసులు: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేసి, వేలం వేయడానికి పై అధికారులకు తెలపాలని సూచించారు.

విధుల నిర్వహణ: రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్, తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల అమలు వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలి.

సెక్టార్ల విభజన: డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జులుగా నియమించాలి. సెక్టార్లను సబ్-సెక్టార్‌లుగా విభజించి కానిస్టేబుల్‌లను కేటాయించడం ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.

నిఘా: రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలి. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

అక్రమ కార్యకలాపాలు: గంజాయి, అక్రమ ఇసుక, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై దృష్టి సారించి తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. గంజాయి నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

సైబర్ నేరాలు: పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయాలి. రోడ్డు ప్రమాదాలు: తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ హెూల్స్" గా గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.

ఈ సమావేశంలో జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, ట్రైనీ ఎస్సైలు సాయికృష్ణ, దీపక్, ఆర్.ఎస్సై, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్లు

## - ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**రుద్రంగి మే 26 సమయజ్యోతి**

రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసీ చైర్మన్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి మరియు నాయకులు మాట్లాడుతూ... టిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రెస్ మీట్ లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి ముద్దుబిడ్డగా సుమారు ఇప్పటివరకు 100 కోట్ల అభివృద్ధి పనులు చేశారని ఒక్క రూపాయి తక్కువ చేసిన చర్చలకు సిద్ధమని అన్నారు. గ్రామంలోని నిరుపేదలకు పైలట్ మండలముగా సుమారు 324 ఇండ్లు మంజూరు చేసి పేదలకు నీడ అందజేసిన ప్రభుత్వ విప్పును విమర్శించడం సిగ్గుచేటని, వారి 10 సంవత్సరాల పాలనలో ఒక్కటంటే ఒక్కటి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఏ ఒక్క పేదవాడికి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గత ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 30 సార్లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారని కానీ ఆసుపత్రి నిర్మాణం కాలేదన్నారు. నేడు మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా పనులు కొనసాగుతున్నాయని కొద్ది రోజుల్లోనే ప్రజలకు అందుబాటులో ఆసుపత్రి వస్తుందన్నారు. గ్రామంలో ఎవరైనా ఇండ్లు లేని నిరుపేదలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా అట్టి వారికి ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, అన్నారు. ఎలక్షన్ ముందే కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ గుర్తుకొస్తదని గత పది సంవత్సరాల బి ఆర్ ఎస పాలనలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని, నేడు 15 నెలల కాలంలో సూరమ్మ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలో రైతులకు సాగునీరు సమస్య తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మాని ప్రతిపక్ష నేతలు మంచి సలహాలు సూచనలు ఇచ్చి రుద్రంగి మండల అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల వీరయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, బిసి మండల అధ్యక్షుడు గండి నారాయణ, దేవస్థానం చైర్మన్ కొమర శంకర్, నాయకులు ఎర్రం గంగ నరసయ్య, తర్రే లింగం, పుట్టుకపు మహిపాల్, మాడిశెట్టి అభిలాష్, పిడుగు లచ్చిరెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, గండి అశోక్, దుబ్బాక గంగాధర్, అంబటి శ్రీధర్ ,అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, దయ్యాల రమేష్, దేవల దిలీప్, ఎర్రం రాజలింగం, లక్కాకుల అభిరామ్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాల వేగుచుక్క బెల్లి లలిత యాదవ్

## - బీసీ జన చైతన్య సమితి మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్

**చిన్నంబావి మండలం సమయజ్యోతి**

చిన్నంబావి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన బెల్లి లలితక్క 26వ వర్ధంతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జన చైతన్య సమితి మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క తాగబోతే నీళ్లు లేక తుమ్మెదాలో అంటూ నీరు గూర్చి పోరాడిన లలితక్క దురలవాట్లు, చెడు వ్యసనాలపై వ్యతిరేకంగా తన గళం తో ప్రజలను చైతన్య పరిచింది బెల్లి లలిత యాదవ్.1997 లో "దగపడ్డ తెలంగాణ" సభను ఏర్పాటు చేసినా ధీరురాలు బెల్లి లలితక్క. ప్రజలకై ప్రజల కోసం పోరాడినా బెల్లి లలితక్క, తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావ జాలాన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించిన లేడి గద్దర్ గా మరియు తెలంగాణ గాన కోకిలగా మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన బెల్లి లలితక్కని స్మరించుకుందాం జోహార్ బెల్లి లలితక్క అని అన్నారు. బీసీ నాయకులు రజిని బాబు మాట్లాడుతూ మహిళలను చైతన్య పరిచి, సంఘటితం చేసేందుకు 'మహిళా ప్రవంతి'ని ఏర్పాటు చేసింది. మహిళల హక్కుల కోసం, యువతలో పెరిగిపోయిన గుట్కా, పాన్‌పరాగ్, సారా లాంటి వ్యసనాలకు వ్యతిరేకంగా పాటలు కట్టి ఊరూరా ప్రదర్శనలు ఇచ్చిందని ఈ వర్ధంతి సందర్భంగా బెల్లి లలితక్కకు ఇవే మా జోహార్లు. యువతలో చైతన్యం పెంచి సంఘటితం చేసి ఉద్యమానికి బాటలు వేసింది. ఎక్కడ ఏ సమస్య కోసం ప్రజలు పోరాడుతున్నా అక్కడ ప్రత్యక్షమై తనదైన పాటలతో, మాటలతో ప్రజలను చైతన్యం చేసేందుకు జీవితకాలాన్నంతా వెచ్చించింది. 1997 మార్చిలో జరిగిన మొట్టమొదటి 'దగాపడ్డ తెలంగాణ' సభను విజయవంతం చేయడంలో బెల్లి లలితక్క ముఖ్యపాత్ర పోషించింది. భువనగిరి సభ మొదలు నాటి నుంచీ మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ నినాదం గురించి చాటుమాటుగా, గుసగుసగా చర్చించుకుంటున్న సందర్భంలో మొట్టమొదటి బహిరంగ సభ ద్వారా తెలంగాణ నినాదానికి జీవం పోసిన కృషిలో బెల్లి లలితక్క యాదవ్ పాత్ర ఎనలేనిది. మండల బీసీ నాయకులు మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ పాటకు పర్యాయ పదంగా మారింది బెల్లి లలిత. తెలంగాణ జనసభ కార్యక్రమాల్లో పాల్గొంటూనే తెలంగాణ కళామండలి రాష్ట్ర కో-కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించి తెలంగాణ పాటే జీవితంగా ఎంచుకున్నది. తెలంగాణ ఉద్యమానికి జవ జీవాలు పోసింది బెల్లి లలిత యాదవ్, అందరం కలిసి ఘనంగా బెల్లి లలితక్కకు 26 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిద్దాం. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య సమితి మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్, బీసీ జనచైతన్య సమితి తాలూకా నాయకులు కాశన్న యాదవ్, బీసీ జన చైతన్య సమితి మండల ప్రధాన కార్యదర్శి బిచ్చన్న సాగర్, మండల బీసీ నాయకులు రజిని బాబు, బీసీ జన చైతన్య సమితి మండల నాయకులు మేకల శేఖర్ యాదవ్, వెంకటస్వామి, నరసింహ, మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ సభలు నిర్వహించకుండా ఇందిరమ్మ ఇండ్లు ఎలా మంజూరు చేస్తారు

## - తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఖానాపూర్ నియోజకవర్గఇంచార్జ్ తౌటు సంజీవ్

**జన్నారం 26 మే సమయజ్యోతి**

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల మంజూరు ప్రతి గ్రామములో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించిచి,మంజూరు చేయించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ తౌటు సంజీవ్ పేర్కొన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకుఎలాంటి సమాచారం లేకుండా ఎంపీడీవో,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలోని ఇందిరమ్మ కమిటీల సభ్యుల దగ్గర బంధువులకే మామూల్లు పుచ్చుకొని కేటాయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఒకవేళ ఆలాగే జరిగితే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ ఎడల ఈనెల 29, 30 తేదీలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి,నిరాహార దీక్షలకు పూనుకుంటామని సంజీవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మసూద్, కోడిఇ సాక్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల42 శాతం రిజర్వేషన్ ల అమలు తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**జన్నారం26 మే ( సమయజ్యోతి)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ పేర్కొన్నారు. సోమవారంజన్నారం మండలం బిసి సంఘం ఆధ్వర్యంలో మండల బీసీ సంఘం నేతలు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్ కు వినతి పత్రం సమర్పించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో చట్ట సభల్లో, విద్యా, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బాదంపెల్లి మాజీ అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న,చీర్ల రమేష్తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పాడ్డ సంఘం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 26సమయజ్యోతి:**

తెలంగాణ సాధన కొరకు తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పడ్డ సంఘం జర్నలిస్ట్ ఫోరం అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వ రజతోత్సవ పోస్టర్ ను జర్నలిస్టుల తో కలిసిఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిదశ ఉద్యమం తర్వాత మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఆకాంక్ష కొరకు ఎన్నో సంఘాలు కృషి చేశాయని అందులో ముందు భాగములో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ ఉండదనితెలిపారు. ప్రత్యేక తెలంగాణ కొరకు కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను చైతన్యపరచుటకు జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందనీ అన్నారు. 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ముందుండాలని తెలిపారు. పక్క రాష్ట్రాల నుండి జరుగుతున్న దోపిడీ సైతం ప్రజలకు తెలియజేయుటకు టీ.జి.ఎఫ్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మరిపెద్ది శ్రీనివాస్, జర్నలిస్ట్ నాయకులు వజ్జె వీరయ్య, చల్లా శేఖర్, శ్యాంసుందర్, సురేష్, ఫణీంద్ర, సైది రెడ్డి,రామాచారి, నాగేందర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రవెల్లి మండల బీజేపీ నేత జైతు

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆత్రం సుగుణక్క

**జన్నారం 25 మే సమయజ్యోతి )**



అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోగల ఇంద్రవెల్లి మండల బీజేపీ నాయకుడు పెందోర్ జైతు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతో పాటు కొందరు యువకులు ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు.ఈమేరకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ ఆత్రం సుగుణక్క వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కష్టపడి పనిచేయాలని సుగుణక్క సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంద్రవెల్లి మండల నాయకుడు పెందోర్ జైతు మాట్లాడుతూ.. పదవి ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ.. ప్రజల సమస్యలను ఎల్లవేళల తెలుసుకుంటూ.. ప్రజల మధ్య ఉంటున్న సుగుణక్కపై అభిమానంతోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

**భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు**
**పసుపుమయంగా మారిన కడప నగరం**
**తరలివచ్చిన మంత్రులు... నాయకులు**
**సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల**
**సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత**
**మూడ్రోజుల పండగ కోసం నేడ చంద్రబాబు రాక**

కడప,మే26(సమయజ్యోతి): మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం.మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును




ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళ్తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు- చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు- చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళు లర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు- చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

**త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం**
**పరిశ్రమ అభివృద్ధి కోసం అనేక చర్యలు**
**చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది**
**పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం**
**మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేశ్**



రాజమహేంద్రవరం,మే26(సమయజ్యోతి): అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అనినారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయితే, పెంచిన రేట్లపై కొందరు కోర్టులో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు' అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి ప్రోద్బలంతో ఇలా అంటున్నారో తెలియదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతున్నారు. 'సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు' అని అంటున్నారు. అప్పుడు మీరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం 'ఫ్లాప్ మూవీ' అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నాడో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే 'జంతు సమాన.. మూర్ఖత్వానికి నమూనా..' అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ మీ చర్యలను గమనిస్తున్నారని మంత్రి అన్నారు.సినిమా రంగానికి సహకరిస్తున్నప్పుడు మీరు వచ్చి కలిస్తే సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. కలవటం, కలవకపోవటం వారి విజ్ఞతకే వదిలేశాం. వారు రాలేదని మేమెప్పుడైనా సినిమాలను అడ్డుకున్నామా? మనందరం కలిసి సమస్యలు పరిష్కరించుకుందామని నేను లేఖరాశాను. సినిమా ఇండస్ట్రీకి ఒక పాలసీ తీసుకొద్దామని అంటున్నాం. ఎగ్జిబిటర్లకు సమస్యలు ఉన్నాయి. సింగిల్ థియేటర్ల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటివి పరిష్కరించుకోవడానికి ఓ విధానం తీసుకొస్తామని చెబుతున్నాం. అలాగే మల్టీప్లెక్స్‌లో టికెట్, తినుబండారాల ధరలపైనా విధి విధానాలు రూపొందించ బోతున్నాం. ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించాం. నివేదిక వచ్చిన తర్వాత దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలా కక్షసాధింపు చర్యలు మాత్రం ఉండవని కందుల దుర్గేష్ అన్నారు.మమ్మల్ని కలవ లేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని తాము ఇబ్బంది పెట్టలేదని ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ ముందు ప్రపంచంలో థియేటర్లో బంధు అనే విషయం ఎందుకు బయటకు వచ్చిందన్నారు. సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైన వైఖరి అని పేర్కొన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు. ఏపీ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల గురించి మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. కొందరి మాటలు అహంభావపూరితంగా ఉన్నాయి. ప్రతిసారీ ఎవరో ఒకరు టికెట్లు- పెంచమని వస్తున్నారు, మేం ఓకే చేస్తున్నాం. ఆ వెంటనే ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారు. అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అయినా మేం సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం మేం రేట్లు- పెంపునకు అనుమతిస్తున్నాం' అని అన్నారు. తెలుగు సినిమా పెద్దలు ఏపీ ప్రభుత్వాన్ని కలుస్తారా లేదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం. మమ్మల్ని కలవలేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదు. సినిమా టికెట్ల రేట్లకు సంబంధించి శాశ్వత విధానాన్ని ఏపీ ప్రభుత్వం రూపొందించబోతుంది. హరిహర వీరమల్లు విడుదలకు ముందే బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి వచ్చింది. బంద్ అనే విషయం ముందే తెలిసినా ఫిల్మ్ ఛాంబర్ ఎందుకు స్పందించలేదు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ముందుగానే స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఏపీ ప్రభుత్వాన్ని కలవాల్సిందని నిర్మాత అల్లు అరవింద్ ఇప్పుడు చెప్పడం హర్షణీయం. ఈ వ్యవహారం నుంచి వైసీపీ లబ్ధి పొందాలని చూస్తుందని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

# మహానాడుకు నేతల సిద్ధం

## భారీగా తరలి రావాలన్న జివి

గుంటూరు,మే 26(సమయజ్యోతి): కడపలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అందుకు ముఖ్య నేతలు, కార్యకర్తలు బయలుదేరాలని గుంటూరు టిడిపి నేత, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహానాడు సన్నాహక కార్యక్రమంలో భాగంగా టీడీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన వలన రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి గానే అసెంబ్లీలోకి అడుగుపెడతానన్న ఆయన శపథం నెరవేరిన క్రమంలో అధికారం దక్కించుకున్న తరవాత జరుగుతున్న తొలి సభ కావడంతో అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. సమస్యలపై మహానాడులో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# మహానాడును విజయవంతంచేయాలి

కడప,మే26(సమయజ్యోతి): కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రైల్వేకోడూరు ఇనచార్జ్, కుడా ఛైర్మన ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు. కడపలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు ఏర్పాట్లు- చివరి దశకు చే రుకున్నాయన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి మహానాడుకు పదివేల మంది కార్యకర్తలు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కడపలో జరిగే టీడీపీ మహానాడును విజయవంతం చేయడంతోపా టు- కడప సత్తాచాటాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయ నాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు.మహానాడుకు జనసమీకరణతో పాటు- టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, అబిమానులను చైతన్య పరచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీ కడపలో జరుగబోయే మహానాడును సుమారు వెయ్యి వాహనాల్లో 25 వేల మంది జనసమీకరణతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, ఉమ్మడి కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన ఎర్రగుండ్ల జయప్రకాష్, రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కట్టాబాలాజీనాయుడు, ఎస్సీ కార్పొరేషన రాష్ట్ర డైరెక్టర్ దుద్యాల అనితదీప్తి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కడప మహానాడుకు సర్వం సిద్ధం

**జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం**
**తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం**

కడప,మే26(సమయజ్యోతి): రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం - పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఇదిలావుంటే ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది. ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చొనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు- చేశారు. ఇప్పటికే పలువురు మంత్రులు కడప చేరుకున్నారు.



# హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్?తో భారీ టార్గెట్?ను నిర్దేశించి బౌలింగ్?లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్?కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్? రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్?గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్?తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్?రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్?, ఇషాన్ మలింగ, హర్ష్? దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# రూ.10.75 కోట్లకు 18 బాల్స్



అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ 18వ సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించినా, లీగ్ సెకండాఫ్ లో పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్ చేరలేకపోయింది. తొలి 4 మ్యాచ్‌లు వరుసగా గెలవడంతో ప్లేఆఫ్స్‌కు చేరుకునే మొదటి జట్టు ఢిల్లీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తర్వాత సీన్ రివర్ అయింది. ఐపీఎల్ వాయిదా పడిన తర్వాత మిచెల్ స్టార్క్ స్వదేశానికి వెళ్లడం ఢిల్లీకి బిగ్ షాక్. ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ను శనివారం పంజాబ్ కింగ్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచింది. కానీ అప్పటికే ఆ జట్టు ప్లే ఆఫ్ రేస్ నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ 2025 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ భారత ఫాస్ట్ బౌలర్ టీ నటరాజన్‌ను ఏకంగా 10 కోట్ల 75 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేయడానికి కారణం నటరాజన్ వారికి డెత్ ఓవర్లతో కీలకంగా మారి, ప్రత్యర్థుల భరతం పడతామని భావించారు. ఒక బౌలర్ టీ20లో మ్యాక్సిమం 4 ఓవర్లు వేయగలడు, కానీ ఢిల్లీ ఇంత పెద్ద పెద్ద మొత్తం వెచ్చించి తీసుకున్న బౌలర్ మొత్తం సీజన్‌లో 4 ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ టీ20 ఫార్మాట్‌కు సరిపోయే డెత్ ఓవర్ స్పెషలిస్టు నటరాజన్‌తో పాటు మిచెల్ స్టార్క్‌ను కూడా కొనుగోలు చేసింది. ఇద్దరు జట్టుకు ప్రధాన ఫాస్ట్ బౌలర్లు, జట్టు బౌలింగ్ భారాన్ని మోస్తారని అభిమానులు భావించారు. స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు, కానీ ఐపీఎల్ తాత్కాలిక వాయిదాతో అతను స్వదేశానికి వెళ్లి, తిరిగి రాలేదు. నటరాజన్ విషయానికొస్తే, మొత్తం సీజన్‌లో నట్టూ కేవలం 3 ఓవర్లు మాత్రమే వేశాడు. అతను కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఒకే ఒక మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ వేశాడు.మే 18న జరిగిన గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 3 ఓవర్ల స్పెల్ వేశాడు. 16 కంటే ఎక్కువ ఎకానమీతో ఏకంగా 49 పరుగులు ఇచ్చాడు. కాస్ట్లీ బౌలర్ అనుకుంటే.. జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా బౌలింగ్ చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్‌ను 10 వికెట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. జీటీ ఓపెనర్లు సాయి సుదర్శన్ 108 పరుగులు, శుభ్‌మన్ గిల్ 93 పరుగులు చేశారు.ఢిల్లీ క్యాపిటల్స్ 14 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లు గెలిచి, మరో 6 మ్యాచ్‌లు ఓడిపోయింది, ఒక మ్యాచ్ ఫలితం రాలేదు. 15 పాయింట్లతో ఢిల్లీ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ముగించింది. శనివారం జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ సమీర్ రిజ్వి మ్యాచ్ మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అతను 25 బంతుల్లో 58 పరుగులు చేశాడు. 207 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 19.3 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో ఛేదించింది. సీజన్‌ను విజయంతో ముగించింది.గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. తొలి రెండు స్థానాల కోసం నెంబర్ గేమ్ కొనసాగుతోంది. ఎందుకంటే తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్ 1 మ్యాచ్ ఓడినా, క్వాలిఫయర్ 2లో నెగ్గి ఐపీఎల్ ఫైనల్ చేరుకునే అవకాశం ఉంటుంది.

# చివరి దశకు ధోనీ కెరీర్



చెన్నైసూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్ తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయతే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు.ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని ధోనీ స్పష్టం చేయడం తెలిసిందే.

## సాయి సుదర్శన్ అరంగేట్రం దాదాపు ఖాయమే

జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం బీసీసీఐ 18 మంది సభ్యుల జట్టును కూడా ప్రకటించింది. రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీసీసీఐ ఇప్పుడు శుభ్‌మన్ గిల్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించగా.. రిషబ్ పంత్ ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. యువ బ్యాటర్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో తన క్లాస్ బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. సాయి సుదర్శన్ టెక్నికల్ షాట్లు ఆడగలడు. అతని టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. సాయి సుదర్శన్ 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కూడా ఆడి 1957 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ పేరు మీద ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 సెంచరీలు, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లాండ్ పర్యటనలో సాయి సుదర్శన్ అరంగేట్రం దాదాపు ఖాయం. 29 ఏళ్ల టాప్ ఆర్డర్ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్ ఈ సారి ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తరఫున టెస్ట్ అరంగేట్రం చేయనున్నాడు. అభిమన్యు ఈశ్వరన్ 101 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 27 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీల సాయంతో 7674 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నేపథ్యంలో అభిమన్యు ఈశ్వరన్ టాప్ ఆర్డర్‌లో ఆడే అవకాశం లభించవచ్చు. అభిమన్యు ఈశ్వరన్ ఇంగ్లాండ్ లయన్స్ జట్టుతో ఆడే ఇండియా ఏ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తాడు.ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి భారత టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. అర్ష్‌దీప్ సింగ్‌కు కూడా అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అర్ష్‌దీప్ సింగ్ 21 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 66 వికెట్లు పడగొట్టాడు.

# శ్రేయస్ కు అన్ని ఫార్మాట్లు ఆడే సత్తా ఉంది

## శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్ సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం

వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రిక్‌బజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాబ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యర్. ఐపీఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నారు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఐటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అతను పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేడు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్" అని అన్నారు. ఐపీఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్‌లో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488 పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు



ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే, ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4–5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉండని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.

**ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్ ఇండియా ఆటగాళ్లు**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్/ వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, నితీష్ కుమార్ రెడ్డి, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్.

# కోహ్లీ, రోహిత్ ల అరుదైన లిస్టులో అభిషేక్ శర్మ



సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో గౌరవనీయమైన మైలురాయిని చేరుకున్నారు. మే 25న అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆయన ఐపీఎల్‌లో తన 100వ సిక్సర్‌ను బాది, లీగ్ చరిత్రలో ఈ ఘనతను సాధించిన అరుదైన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న %=:=% జట్టు, ట్రావిస్ హెడ్ తో కలిసి అభిషేక్ శర్మ 92 పరుగుల అద్భుతమైన తొలి వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో, జట్టు మంచి ఆరంభాన్ని పొందింది. అభిషేక్ 16 బంతుల్లో 32 పరుగులు చేయగా, ఇందులో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ సిక్సర్లలో రెండు సునీల్ నరైన్ బౌలింగ్‌పై వచ్చింది, ఇవి అతనికి వ్యక్తిగతంగా 100వ సిక్సర్లుగా నిలిచాయి. 75వ ఐపీఎల్ ఇన్నింగ్స్‌లోనే ఈ మైలురాయిని అధిగమించిన అభిషేక్, ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో 100 సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో 41వ ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు ఉన్నారు. అంతేకాకుండా, అభిషేక్ ఆ జాబితాలో చోటు సంపాదించడం యువ ఆటగాళ్లకు స్ఫూర్తిదాయకం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడు క్రిస్ గేల్ కాగా, అతని పేరిట మొత్తం 357 సిక్సర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ 297 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నారు, త్వరలోనే 300 సిక్సర్ల మైలురాయిని అధిగమించే అవకాశం ఉంది.ఇలాంటి ఘనతలు అభిషేక్ శర్మ క్రికెట్‌లో చేస్తున్న అభివృద్ధిని సూచిస్తాయి. వయసులో చిన్నవాడైనప్పటికీ, అతని ఆటతీరులో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, దూకుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓపెనర్‌గా నిలదొక్కుకున్న అభిషేక్, వరుసగా చక్కటి ప్రదర్శనలతో జట్టును విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మైదానంలో అతని బ్యాటింగ్ దూకుడు మాత్రమే కాదు, సాధించిన రికార్డులు కూడా తను భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఎంత ఖచ్చితమైన ఆటగాడో నిరూపిస్తున్నాయి.ఐపీఎల్ 2025 సీజన్‌ను హై తో ముగించిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆదివారం ఢిల్లీలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఫిరోజ్ షా కోట్లా మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, హెన్రిచ్ క్లాసెన్ విజృంభించడంతో 110 పరుగుల భారీ తేడాతో గెలిచింది. క్లాసెన్ కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించి, తన సునాయాసమైన శైలిలో 105 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతనికి తోడుగా ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా అద్భుతంగా ఆడి 40 బంతుల్లో 76 పరుగులు చేసి 'ఆరెంజ్ ఆర్మీ'కి శక్తివంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు.ఈ జోడీ ప్రదర్శనతో 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది. ఇది మొదటి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై చేసిన 286 పరుగుల తర్వాత రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం, ట్రావిస్ హెడ్ స్థిరత గెలుపుకు మూలస్తంభాలుగా నిలిచాయి.

# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

**మరిహరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది**

**థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు**

**మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా**

**మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్**

పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి



అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

**ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు**



కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది.ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# గ్యాంబ్లర్ టీజర్ విడుదల

సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'యుద్ధం ఎక్కడ మొదలు పెట్టాలో తెలియాలి.. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి' అనే డైలాగుతో ప్రారంభమైన టీజర్ ఆసక్తిగా ఉంది.






# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ -ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.




# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685